# గొడవలకు దిగితే పీడీ యాక్ట్ కేసులు

- జైపూర్ ఏసీపీ మోహన్
- రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో మాట్లాడుతున్న ఏసీపీ మోహన్



కోటపల్లి మండలం వెంచపల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సురేశ్

జైపూర్, అక్టోబర్ 31: ఎన్నికల సమయంలో అనవసరపు గొడవలకు దిగి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జైపూర్ ఏసీపీ మోహన్ హెచ్చరించారు. మంగళవారం జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాలకు చెందిన రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లో ఉన్న వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్ల జీవన విధానంతో పాటు వారి ప్రస్తుత కుటుంబం స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో చిన్న చిన్న గొడవలకు దిగుతూ, శాంతి భద్రతలు, పజల స్వేచ్ఛ హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తీరు మారకపోతే కేసులు తప్పవని పీడీయాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడబోమని హెచ్చరించారు. 6 నెలలకోసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైండోవర్ చేస్తామని, వారిపై పోలీస్ నిఘా ఉంటుందని తెలిపారు.

బైండోవర్ కాలంలో ఏదైనా నేరానికి పాల్పడినట్లయితే జరిమానాతో పాటుగా జైలు శిక్ష కూడా విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో ఉండి శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో గొడవలకు దిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ రమేశ్ బాబు, జైపూర్ ఎస్‌ఐలు ఉపేందర్, నాగరాజు శ్రీరాంపూర్ ఎస్‌ఐ రాజేశ్, భీమారం ఎస్‌ఐ రాజవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

**అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దు**

కోటపల్లి, అక్టోబర్ 31 : అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దని, కోటపల్లి ఎస్‌ఐ సురేశ్ సూచించారు. కోటపల్లి మండలం వెంచపల్లిలో ఎస్‌ఐ సురేశ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృత తనిఖీలు చేసి నిర్వహించి గ్రామస్తులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాలల్లోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు వచ్చినా, అనుమానాస్పదంగా సంచరించిన పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ టౌన్ ఎస్‌ఐ ప్రసాద్, ఆర్ఎస్‌ఐ శివ ప్రసాద్, స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శత లక్ష్మీనారాయణ యాగం



యాగం పూర్ణాహుతి చేసి మొక్కుతున్న బాల్క సుమన్ దంపతులు

రామకృష్ణాపూర్, అక్టోబర్ 31: చెన్నూర్ నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్వగృహంలో మూడవ రోజు శృంగేరి పీఠం వేద పండితులు వేద బ్రహ్మశ్రీ గోపికృష్ణ శర్మ బృందం మూడు రోజులుగా సాగుతున్న శత లక్ష్మీనారాయణ యాగంలో భాగంగా మంగళవారం బాల్క సుమన్ రాణి అలేఖ్య దంపతులు పూర్ణాహుతి నిర్వహించారు. వేద పండితులు గోపికృష్ణ శర్మ బృందం మూడు రోజుల పాటు ఎంతో నియమనిష్ఠలతో యాగాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా తలపెట్టిన యాగ కార్యక్రమాలన్ని నిర్విఘ్నంగా కొనసాగాలని తొలి రోజు సహస్ర మోదక గణపతి హోమం, రెండవ రోజు సకాలంలో వర్షాలు పడి, పంటల వృద్ధి జరగాలని చండీ హోమం, కుంకుమార్చన, సకల జనుల క్షేమం, అభివృద్ధి జరుగాలని మూడవ రోజు శత లక్ష్మీనారాయణ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం యాగానికి హాజరైన చెన్నూరు నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన నాయకులకు,యువ నాయకులకు, మహిళలకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం నిర్వహించారు.

## ఎన్నికల ప్రక్రియలో పొరపాట్లు చేయద్దు

- కలెక్టర్ బదావత్ సంతోష్



రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

చెన్నూర్, అక్టోబర్ 31: ఎన్నికల పక్రియలో పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. చెన్నూర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. నియోజకవర్గంలో జరిగే ప్రతి అంశంపై రిటర్నింగ్ అధికారి పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన పలు బృందాలకు పలు ఆదేశాలను జారీ చేశారు. అనంతరం కిష్టంపేటలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడం దత్తు, డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఏసీపీ మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా చేపట్టాలి

- ఏసీపీ జాన్ నర్సింహులు
- సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన



మందమర్రి హెలీప్యాడ్ వద్ద సూచనలిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ జాన్ నర్సింహులు

మందమర్రి, అక్టోబర్ 31: ఈ నెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పర్యటన సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల ట్రాఫిక్ ఏసీపీ జాన్ నర్సింహులు సూచించారు. మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్‌ఐ చంద్రకుమార్, కాసిపేట ఎస్‌ఐ గంగారాంతో కలిసి మంగళవారం మందమర్రి పట్టణంలోని ట్రాఫిక్ ఏరియాలను పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన హెలీప్యాడ్‌తో పాటు సభ నిర్వహించనున్న సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణ, సభకు వచ్చే వాహనాలను నిలిపేందుకు పాలచెట్టు సొంత స్థలంతో పాటు కేకే ఒకటి సీఎస్‌పీ ఏరియాల్లో ఏర్పాటు చేయనున్న పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. రోప్ బృందం నిర్వహించాల్సిన విధులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సభ సందర్భంగా నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజలు రానుండడంతో పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. సభకు వచ్చే వారితో పాటు పట్టణ ప్రజలు సీఎం సభ నిర్వహించే రోజున పోలీసుల సూచన మేరకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. పలు ప్రధాన రహదారులలో దారి మళ్లింపు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. దారి మళ్లింపు ఏరియాలను ముందుగానే ప్రకటించి ఒక రోజు ముందుగానే ప్రజలకు తెలియ జేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి దత్తు

చెన్నూర్, అక్టోబర్ 31: పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులను పకడ్బందిగా నిర్వహిస్తూ ఎన్నికల పక్రియను విజయవంతంగా నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడం దత్తు అన్నారు. చెన్నూర్ పట్టణంలో మంగళవారం పీవోలు, వోపీవోలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈవీఎం వినియోగం, ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై ఏలా అవగాహన కల్పించాలి లాంటి అంశాలతో పాటు పోలింగ్ కేంద్రాల్లో వీరు చేయాల్సిన పనులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతులకు 360మంది పీవోలు, వోపీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, ఎన్నికల నయాబ్ తహసీల్దార్ లక్ష్మినారాయణ, నియోజకవర్గంలోని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ యువకుడి అరెస్ట్

మందమర్రి, అక్టోబర్ 31: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి ఊర చెరువు(ట్యాంక్‌బండ్) పై గంజాయి సేవిస్తూ మల్యాల చందు అనే యువకుడు పట్టుబడగా అరెస్ట్ చేసినట్లు మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. మందమర్రి పోలీస్ స్టేషన్ సీఐ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. మందమర్రి అదనపు ఎస్‌ఐ హరిశేఖర్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా ట్యాంక్‌బండ్ పై స్థానిక మారుతీనగర్‌కు చెందిన మల్యాల చందు అనే యువకుడు అనుమానాస్పదంగా తిరుగుతూ పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకున్నట్లు తెలిపారు. చందును పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా అతను గంజాయి సేవించడంతో పాటు చంద్రాపూర్ నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుక్కొని వచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తూ అతను గంజాయి సేవిస్తున్నట్లు తెలిపారు. చందు వద్ద నుంచి ఐదు గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణంలో యువకులు ఎవరైనా గంజాయి సేవించినా సరఫరా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి సంబంధించి రవాణా, విక్రయాలు తదితర విషయాలు ఎవరికి తెలిసినా వెంటనే సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో మందమర్రి ఎస్‌ఐ చంద్రకుమార్, అదనపు ఎస్‌ఐ హరిశేఖర్ తదితరులున్నారు.

## నేడు హనుమాన్ చాలీసా పారాయణం

చెన్నూర్ టౌన్, అక్టోబర్ 31 : కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని ప్రతాపమారుతి హనుమాన్ మందిరం వద్ద బుధవారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు హనుమాన్ భక్త బృందం, నిర్వాహకులు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం, అఖిల భారత హనుమాన్ దీక్ష పీఠం పీఠాధిపతులు దుర్గా ప్రసాద్ స్వామిజీ పర్యవేక్షణలో సంయుక్తంగా కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులందరూ హారతులతో వచ్చి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు మొబైల్ 9849817097లో సంప్రదించాలని సూచించారు.

## ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దు

- జడ్పీటీసీ మోతె తిరుపతి



దుగ్నెపల్లిలో ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ మోతె తిరుపతి

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 31: ప్రతిపక్ష నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి మోసపోవద్దని జడ్పీటీసీ మోతె తిరుపతి అన్నారు. మండలంలోని దుగ్నెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రవేశ పెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా రైతులకు, మహిళలకు వివరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలతో ప్రచారాన్ని ప్రారంబించారు. గతంలో రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న రైతుల పరిస్థితి ఎంటిది, రాష్ట్రం ఏర్పడ్డాక రైతుల పరిస్థితి ఏంటిదో ఒక్క సారి ఆలోచన చేయాలని జడ్పీటీసీ మోతె తిరుపతి రైతులకు తెలిపారు. గతంలో ఎలాంటి అభివృద్ధి లేక పల్లెలు అన్ని ఎలా ఉన్నాయో గుర్తు తెచ్చుకోవాలని కోరారు. సీసీ రోడ్లు, కరెంట్ సరిగ్గా లేక నాణ్యమైన వైద్యం, విద్య అందకపోవడంతో అప్పుడు పడ్డ ఇబ్బందులను ఒక్క సారి గుర్తుకు తెచ్చుకోవాలని గ్రామస్తులను కోరారు. రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఎంతగానో శ్రమించి రాష్ట్రంలో ఒక్కరు కూడ నిరాశపడకుండ కులవృత్తులకు, రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు, యువకులకు ప్రతీ ఒక్కరినీ దృష్టిలో పెట్టుకొని పాలనను కొనసాగిస్తున్నారని తెలిపారు. మళ్లీ సీఎం కేసీఆర్ అయితేనే మరింత అభివృద్ధితో అందరం ముందుకు పోతామని గ్రామస్తులకు సూచించారు. బాల్క సుమన్‌కు వేసి అత్యధిక మెజారిటీతో సుమన్‌ను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రత్న సమ్మిరెడ్డి, నాయకులు రత్న తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.